## క్లుప్తంగా

### చీరలు, జాకెట్ల పంపిణీ



బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని కంచ నపుత్తూరు గ్రామంలో మాజీ సర్పంచ్, వైఎస్సార్‌సీపీ నాయకుడు గెడితోట్టిగురవయ్య 200 మంది పేద మహిళలకు గురువారం వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా సోషల్ మీడియా కో కన్వీనరు వేలూరురాకేష్ చేతుల మీదుగా చీరలు, జాకెట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతి కోసం పనిచేస్తున్న వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి అయ్యేలా ఆశీర్వదించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

### ఆకట్టుకున్న పుస్తక ప్రదర్శన



పుస్తక ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు

నాగలాపురం: స్థానిక శాఖ గ్రంథాలయంలో వారోత్సవాల్లో భాగంగా పుస్తకాల ప్రదర్శన ఆకట్టుకుంది. నవలలు, పురాణాలు, చిన్నపిల్లల కథలు, పోటీ పరీక్షలు, సైకాలజీకి సంబంధించిన పుస్తకాలను ప్రదర్శించారు. పంచాయతీ కార్యదర్శి నాగరత్నమ్మ, ఏఈ జైసాయి, గ్రంథాలయ అధికారి హరి ప్రసాద్, పీడీ సురేష్, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

### మాచెల్‌రెడ్డి సేవలు మరువలేనివి

వరదయ్యపాళెం: మండలంలోని రామిరెడ్డిపాళెంకు చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు, సింగిల్ విండో మాజీ చైర్మన్ మాచెల్‌రెడ్డి సేవలు మరువలేనివని మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు దామోదర్‌రెడ్డి అన్నారు. మాచెల్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా గురువారం బస్టాండ్ ఆవరణలో వారి కుటుంబ సభ్యులతో కలసి పార్టీ శ్రేణులు మాచెల్ రెడ్డి చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం అన్నదానం చేశారు. పార్టీ మండల కన్వీనర్ నాయుడు దయాకర్‌రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు చంద్రారెడ్డి, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు సుబ్రమణ్యం రెడ్డి, టెలికాం బోర్డు సభ్యుడు సుందర్‌రెడ్డి పాల్గొన్నారు.

### కుష్టు వ్యాధిపై అవగాహన



మాట్లాడుతున్న వైద్యాధికారి దివాకర్

బుచ్చినాయుడుకండ్రిగ: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఇంటర్ విద్యార్థినులకు గురువారం కుష్టు వ్యాధిపై మండల వైద్యాధికారి దివాకర్, సీహెచ్ఓ వేంకటేష్ అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ మైకాబాక్టీరిమ్ లాప్రే అనే సూక్ష్మక్రిమి ద్వారా ఒకరి నుంచి ఒకరికి ఈ వ్యాధి వ్యాపిస్తుందని తెలిపారు. వ్యాధి నివారణకు ప్రభుత్వ ఆస్పత్రుల్లో మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. హెచ్ఎం రమణయ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### నేటి నుంచి బాలల సైన్స్ ఫెస్టివల్

తిరుపతి కల్చరల్: రీజనల్ సైన్స్ సెంటర్‌లో తిరుపతి బాలోత్సవం వారి సహకారంతో బాలల దినోత్సవంలో భాగంగా శుక్ర, శనివారం రెండు రోజులు బాలల సైన్స్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నట్లు సైన్స్ సెంటర్ ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ శ్రీనివాస నెహ్రూ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బాలల సైన్స్ ఫెస్టివల్‌ను శుక్రవారం ఉదయం 10.30 గంటలకు ప్రారంభించి విద్యార్థులతో సైన్స్ ఫెయిర్, సైన్స్ డ్రామా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే 18వ తేదీ శనివారం సైన్స్ ఫెస్టివల్‌లో విజేతలుగా ఎంపికైన విద్యార్థులకు టీటీడీ డీఈవో ఎం.భాస్కర్‌రెడ్డితో బహుమతులు ప్రదానం చేయనున్నట్లు పేర్కొన్నారు.

### నలుగురికి రిమాండ్

తిరుపతి లీగల్: అధిక మోతాదులో మత్తు పదార్థాలను విక్రయిస్తున్న కేసులో నలుగురికి 15 రోజులపాటు రిమాండ్ విధిస్తూ తిరుపతి మూడో అదనపు జూనియర్ సివిల్ జడ్జి సంధ్యారాణి గురువారం ఆదేశాలు జారీ చేశారు. తిరుపతి రూరల్, అవిలాల చెరువు సమీపంలో కె.పవన్‌కుమార్, శంకర్, ప్రకాష్, హరీష్‌లు మత్తు కలిగించే పదార్థాలను విక్రయిస్తుండగా రూరల్ పోలీసులు వీరిని అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచారు.

**ఇద్దరికి జ్యుడీషియల్ కస్టడీ**

తిరుపతి వినియోగదారుల కమిషన్ ఇదివరలో ఇచ్చిన తీర్పును అమలు పరచనందుకు ఇద్దరిని జుడిషియల్ కస్టడీకి తరలించాలని వినియోగదారుల కమిషన్ అధ్యక్షుడు గురువారం ఆదేశాలు జారీ చేశారు. న్యాయవాది కమిషనర్ ఫిర్యాది సహాయంతో ఇద్దర్నీ అదుపులోకి తీసుకొని కమిషన్ ఎదుట హాజరు పరిచారు. కమిషన్ ఉత్తర్వులను ఇద్దరు గురువారం అమలు చేయలేదు. దీంతో ఇద్దరినీ తిరుపతి సబ్‌జైలుకు గురువారం సాయంత్రం తరలించారు.

# జగన్‌తోనే సంక్షేమ పాలన



కీళగరం సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

నారాయణవనం: పేదలందరికీ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డే రావాలని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం మండలంలోని కీళగరం సచివాలయ పరిధిలో 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అంతకు ముందు పార్టీ జెండాను నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆవిష్కరించారు. పంచాయతీ కార్యాలయ ఆవరణలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కుల, మత, పార్టీ బేధాలు లేకుండా అందిస్తున్న సంక్షేమ ఫలాలను అన్ని వర్గాల ప్రజలు స్వాగతిస్తున్నారని అన్నారు. నాలుగన్నరేళ్ల పాలనలో ఒక్క కీళగరం సచివాలయ పరిధిలోనే వివిధ పథకాల కింద రూ 20.62 లక్షలు ప్రజల ఖాతాల్లోకి నేరుగా జమ అయినట్లు వివరించారు. మరిన్ని పథకాలు కొనసాగాలంటే జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు. సంక్షేమ బావుటా బుక్‌లెట్లను వలంటీర్లు ఇంటింటా అందజేసి, లబ్ధిదారుల నుంచి అభిప్రాయ సేకరణ పారదర్శకంగా చేపట్టాలన్నారు. ఎంపీడీవో కృష్ణమూర్తి, తహసీల్దార్ ప్రమీల, వివిధ శాఖల మండల అధికారులు, పార్టీ మండల కన్వీనర్ సారకాయలు, ఏకాంబరం, అన్నాదొరై, సర్పంచ్‌లు రామ్మూర్తి, ధర్మలింగం, ఎంపీటీసీ సభ్యులు రవి, పొన్నుస్వామి, డీసీసీబీ డైరెక్టర్ ఊరప్ప పాల్గొన్నారు.

**రాష్ట్ర సమగ్రాభివృద్ధికి జగనే సీఎం కావాలి**

పిచ్చాటూరు: రాష్ట్రం సమగ్ర అభివృద్ధి చెందాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డే కొనసాగాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. గురువారం పిచ్చాటూరులో 'ఏపీకి జగనే ఎందుకు కావాలి' కార్యక్రమంలో భాగంగా స్థానిక వైఎస్సార్ విగ్రహం వద్ద పార్టీ జెండా ఆవిష్కరణలో ఎమ్మెల్యే పాల్గొని ప్రసంగించారు. సంక్షేమ పథకాల డిజిటల్ డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పిచ్చాటూరు సచివాలయ పరిధిలో అభివృద్ధి, సంక్షేమాలకు రూ.27 కోట్లు వెచ్చించినట్లు తెలిపారు. ఇటీవల పార్టీలో చేరిన టీడీపీ నాయకులు దేవానంద్ రాజు, మధురాజు సత్కరించారు. అనంతరం ప్రజాప్రతినిధులు, నాయకులు రాత్రి గ్రామ పెద్దలతో కలిసి భోంచేసి, రాత్రి బస చేశారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కేవీ చలపతి రాజు, రాష్ట్ర కార్యదర్శి కేవీ భాస్కర్ నాయుడు, ఎంపీడీఓ శ్రీనివాసులు, తహసీల్దార్ మధుసూదన్‌రావు, సర్పంచ్‌లు కిరణ్ కుమార్, ఎంపీటీసీ సభ్యులు రమేష్ రాజు, శోభన్, ఉప సర్పంచ్ శెల్వ పెరుమాళ్, జేసీఎస్ కన్వీనర్ తొప్పయ్య, పార్టీ మండల ఉపాధ్యక్షుడు సుబ్రమణ్యం, నాయకులు పాల్గొన్నారు.

**జగనన్నతోనే సంక్షేమం, అభివృద్ధి**

బుచ్చినాయుడుకండ్రిగ: సంక్షేమం, అభివృద్ధి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ అరణి విద్యానాథరెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని కంచనపుత్తూరు సచివాలయం వద్ద సర్పంచ్ స్వప్న అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేనిఫెస్టోలోని 99.5శాతం హామీలను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేశారని తెలిపారు. మళ్లీ ఇలాంటి పాలన కావాలంటే జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. తిరుపతి జిల్లా వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా తిరుపతి జిల్లా కో కన్వీనరు రాకేష్, సింగిల్‌విండో చైర్మన్ హరనాథరెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు గోపాల్‌రెడ్డి, మణి నాయుడు, గురునాథం, ఎంపీడీఓ నరసింహరావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

**జగనన్నతోనే పారదర్శక పాలన**

నాగలాపురం: మండలంలోని సచివాలయం–2లో గురువారం సర్పంచ్ చిన్నదొరై సుధా ఆధ్వర్యంలో ఎంపీడీఓ పీకేఎం బాబు అధ్యక్షతన 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ మాట్లాడుతూ మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి పథకాల సొమ్ము జమ అవుతున్నాయని తెలిపారు. నాగలాపురం సచివాలయం– 2 పరిధిలో రు.24 కోట్ల లబ్ధి చేకూరినట్లు వివరించారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ వైఎస్సార్ సీపీని ఆదరించాలని కోరారు. అనంతరం సంక్షేమ పథకాల డిజిటల్ బోర్డును, పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఆవిష్కరించారు. జెడ్పీటీసీ సభ్యురాలు సుమతి, ఎంపీపీ సింధు, వైస్ ఎంపీపీ కుమారి, జేసీఎస్ కన్వీనర్ మోహన్ మొదలియార్, వైస్ సర్పంచ్ సునీత, ఈఓ పీఆర్డీ వెంకటేశ్వర్లు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

**పథకాల లబ్ధితో ఇంటింటా సంతోషం**

శ్రీకాళహస్తి: సీఎం జగనన్నతోనే సంక్షేమ పాలన సాధ్యమని, పథకాల లబ్ధితో ప్రజలు సంతోషంగా ఉన్నారని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు వయ్యాల కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని చల్లపాళెంలో 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయ కన్వీనర్ మావిళ్లపల్లె వెంకటేష్, నాయకులు పసల కృష్ణయ్య, సుధాకర్‌రెడ్డి, చెంగల్‌రాయులు, రాజ్యలక్ష్మీ, అంకిరెడ్డి, వయ్యాల మనోహర్‌రెడ్డి, నాగభూషణ్, మనోహర్, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

**జగన్ మళ్లీ రావాలి.. ఆశీర్వదించండి**

సత్యవేడు: ప్రజా సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మళ్లీ అధికారంలోకి రావాలని, ఇందుకు రానున్న ఎన్నికల్లో అందరూ వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించాలని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కోరారు. గురువారం దాసుకుప్పం సత్యవాలయం వద్ద 'వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం' సర్పంచ్ రవిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. అభివృద్ధి కార్యక్రమాల డిస్‌ప్లే బోర్డును, పార్టీ జెండాను ఆవిష్కరించారు. జెడ్పీటీసీ సభ్యురాలు పి.విజయలక్ష్మి, సురుటుపల్లి ఆలయ చైర్మన్ ఏపీఎం బాలాజీ రెడ్డి, ఎంపీటీసీ బాలయ్య రెడ్డి, మార్కెటింగ్ కమిటీ చైర్మన్ శ్యాంప్రసాద్ రెడ్డి, నాయకులు శరవనన్, శ్రీనివాసులు రెడ్డి, గోవింద స్వామి, సుబ్రమణ్యం, రాబర్ట్, ఎంపీడీఓ చంద్రశేఖర్, ఈఓపీఆర్డీ మునిరవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

**అభివృద్ధి కొనసాగింపునకే మళ్లీ జగన్**

వరదయ్యపాళెం: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కొనసాగి పేదల బతుకుల్లో వెలుగులు నిండేందుకే రాష్ట్రానికి మళ్లీ సీఎంగా జగనన్న అవసరమని మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు దామోదర్ రెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం ఇందిరానగర్ సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సచివాలయ పరిధిలో లబ్ధిదారులకు అందజేసిన రూ.16కోట్ల సంక్షేమ పథకాల డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. అనంతరం పద్మావతిపురంలో పార్టీ జెండాను నాయకులు ఆవిష్కరించారు. ఎంపీడీఓ సుబ్రమణ్యం రాజు, సర్పంచ్ వీరభద్రం, పార్టీ మండల కన్వీనర్ నాయుడు దయాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు వెంకటేశ్వర్లు, జేసీఎస్ కన్వీనర్ చిన్నా, సర్పంచులు అలీ, నరేంద్ర, రమణయ్య, మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ పాల సుబ్రమణ్యం రెడ్డి పాల్గొన్నారు.

**రూ.1.61 కోట్లతో గుడిమల్లం అభివృద్ధి**

ఏర్పేడు: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా వైఎస్సార్ కాంగ్రెస్ పాలనలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి చొరవతో గుడిమల్లం పంచాయతీలో రూ.1.61 కోట్లతో అభివృద్ధి పనులు సాగుతున్నాయని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కూనాటి రమణయ్య అన్నారు. మండలంలోని గుడిమల్లంలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పంచాయతీలు మరింత అభివృద్ధి సాధించాలంటే తిరిగి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీనే గెలిపించుకోవాలని కోరారు. సర్పంచ్ సుబ్రమణ్యం యాదవ్, వైస్ సర్పంచి రామమూర్తి, జెడ్పీటీసీ సభ్యుడు తిరుమలయ్య, కో ఆప్షన్ సభ్యుడు బత్తిశెట్టి, నాయకులు నరసింహయాదవ్, శివ, ప్రసన్న కుమార్ పాల్గొన్నారు.



నాగలాపురం: పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు



శ్రీకాళహస్తి: మాట్లాడుతున్న వయ్యాల కృష్ణారెడ్డి



సత్యవేడు: బుక్‌లెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలం



వరదయ్యపాళెం: పథకాల బోర్డు ఆవిష్కరణ



పిచ్చాటూరు : పార్టీలో చేరిన టీడీపీ నేత దేవానంద్ రాజుకు సన్మానం



ఏర్పేడు : పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు

## ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు





శ్రీకాళహస్తి: విశ్రాంత గ్రంథాలయ అధికారికి సన్మానం, తొట్టంబేడు: వెంకటరమణయ్యకు నివాళి

శ్రీకాళహస్తి: పట్టణంలోని గ్రంథాలయంలో గురువారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహించారు. అందులో భాగంగా ప్రముఖులను స్మరించుకుం దాం కార్యక్రమం కింద డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్, అయ్యంకి వెంకటరమణయ్య జీవిత చరిత్రలను వివరించారు. రంగనాథన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం గ్రంథాలయ మాజీ అధికారి బి.చెంచురెడ్డిని సన్మానించారు. ఉపాధ్యాయులు శ్రీలక్ష్మి, జ్ఞానప్రసూన, గీత, బుజ్జమ్మ, మంజుల, విద్యార్థులు పాల్గొన్నారు.

**వెంకట రమణయ్యకు సేవలు చిరస్మరణీయం**

తొట్టంబేడు (శ్రీకాళహస్తి): గ్రంథాలయ పితామహుడు అయ్యంకి వెంకటరమణయ్య సేవలు చిరస్మరణీయమైనవని తొట్టంబేడు శాఖ గ్రంథాలయ అధికారి హరికృష్ణ అన్నారు. గ్రంథాలయంలో వారోత్సవాలను పురస్కరించుకుని గురువారం అయ్యంకి వెంకటరమణయ్య, డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్ చిత్రపటాలకు నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు.

## నేడు అయోధ్య అక్షింతల ఊరేగింపు

తిరుపతి కల్చరల్: అయోధ్యలో నిర్మాణం జరుగుతున్న శ్రీరాముని దివ్యభవ్య మందిరం ప్రారంభోత్సవం నేపథ్యంలో అయోధ్యలోని బలరాముని పూజలో ఉపయోగించిన అక్షింతలు, రామాలయ చిత్రపటం శుక్రవారం తిరుపతికి చేరుకోనుండడంతో ఊరేగింపు చేపడుతున్నట్లు వీహెచ్‌పీ జిల్లా సహకార్యదర్శి రమాదేవి, నగర అధ్యక్షుడు డి.నరసింహులు ఒక ప్రకటనలో తెలిపారు. జై శ్రీరామ్ నినాదాల నడుమ మేళతాళాల మధ్య శ్రీకోదండరామాలయం నుంచి కొత్తవీధిలోని శ్రీకన్యకాపరమేశ్వరి ఆలయం వరకు సాయంత్రం 6 గంటలకు అయోధ్య రాముని అక్షింతల ఊరేగింపు ఉంటుందని పేర్కొన్నారు.

## కండలేరులో 11.212 టీఎంసీల నీటి నిల్వ

రాపూరు: కండలేరు జలాశయంలో గురువారం నాటికి 11.212 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు జలాశయం ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్ రెగ్యులేటర్ నుంచి సత్యసాయి గంగకు 40 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 5, మొదటి బ్రాంచ్ కెనాల్‌కు 5, లోలెవల్ స్లూయిజ్‌కు 10 క్యూసెక్కుల చొప్పున నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు





కల్యాణ వేంకటేశ్వర స్వామికి కుంభాభిషేక పూజలు, కలశ పూజలు చేస్తున్న వేదపండితులు

నాయుడుపేటటౌన్: పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో ఉన్న శ్రీవల్లీ దేవసేన సమేత షణ్ముగ సుబ్రహ్మణేశ్వరస్వామి స్కంధషష్టి ఉత్సవాల్లో భాగంగా గురువారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద ఉదయం అమ్మవార్లకు పంచామృతాభిషేకాలు, అష్టోత్తర శతనామ పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. రాత్రి స్వామివారి నగరోత్సవాన్ని బా ణాసంచా వేడుకలు, మంగళ వాయిద్యాల నడుమ పట్టణ పురవీధుల్లో ఘనంగా చేపట్టారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త చదలవాడ మోహన్‌కృష్ణ శర్మ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఆలయ అధ్యక్షుడు రవికుమార్‌శర్మ, ఉభయదాతలు, భక్తులు పాల్గొన్నారు.

**కుంభాభిషేకం ప్రారంభం**

సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ సమీపంలో నూతనంగా నిర్మించిన శ్రీవ్యూహలక్ష్మీ సమేత కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయ కుంభాభిషేక వేడుకలు గురువారం ప్రారంభమయ్యాయి. ఆలయం వద్ద కలశాలు ప్రతిష్ఠించి ప్రత్యేక హోమపూజలు చేశారు. శనివారం ఆలయంలో స్వామి, అమ్మవార్ల విగ్రహాల ప్రతిష్ఠాపనోత్సవం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

### భూ రీసర్వే ప్రారంభం



రికార్డులను పరిశీలిస్తున్న డిప్యూటీ తహసీల్దార్ చంద్రబాబు

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని తలారివెట్టు, భవానీశంకరపురం, చెల్లమాంబపురం గ్రామ రెవెన్యూల్లో గురువారం భూముల రీసర్వేను డిప్యూటీ తహసీల్దారు చంద్రబాబునాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూముల రీ సర్వేతో భూసమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు వైఎస్ఆర్ శాశ్వత భూహక్కు, భూరక్ష పథకంలో భూముల రీసర్వే రైతులకు ఓ వరమని పేర్కొన్నారు. రీ సర్వేలో అన్ రిజిష్టర్, వంశపారంపర్యం భూములను గుర్తించి రికార్డుల్లో నమోదు చేసి శాశ్వత చట్టబద్ధత కల్పిస్తామన్నారు. తలారివెట్టు గ్రామ రెవెన్యూలో 809 ఎకరాలు, బీఎస్‌పురంలో 691 ఎకరాలు, చెల్లమాంబపురంలో 655 ఎకరాల భూమి ఉందని తెలిపారు.

### పక్కాగా ఓటరు జాబితా పరిశీలన



మాట్లాడుతున్న ఆర్డీఓ రవిశంకర్‌రెడ్డి

శ్రీకాళహస్తి: ఓటరు జాబితాను పక్కాగా పరిశీలిస్తున్నట్లు ఆర్డీఓ రవిశంకర్ రెడ్డి తెలిపారు. గురువారం ఆర్డీవో కార్యాలయంలో పలు పార్టీల నాయకులతో ఓటరు జాబితా పరిశీలనపై ఆర్డీవో సమావేశం నిర్వహించారు. ఎలాంటి లోటుపాట్లు లేని జాబితాను రూపొందిస్తున్నట్లు తెలిపారు. కమిషనర్ రమేష్‌బాబు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

### రెయిలింగ్‌ను ఢీకొన్న లారీ

దొరవారిసత్రం: డ్రైవర్ కునుకు తీయడంతో సేఫ్టీ రెయిలింగ్‌ను లారీ ఢీకొన్న ఘటన మండల కేంద్రంలో గురువారం చోటు చేసుకుంది. చెన్నై నుంచి నెల్లూరుకు బయల్దేరిన లారీ బ్రిడ్జి వద్దకు వచ్చేసరికి డ్రైవర్ నిద్రలోకి జారుకోవడంతో అదుపు తప్పింది. బ్రిడ్జికి ఓ వైపు ఉన్న సేఫ్టీ రెయిలింగ్‌ను ఢీకొట్టి లారీ ఆగిపోయింది. అయితే ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. గత నెల నుంచి ఇప్పటి వరకు నాలుగు సార్లు ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకోవడం గమనార్హం.

## గోశాల షెడ్ నిర్మాణానికి భూమి పూజ



భూమి పూజలో పాల్గొన్న దాత, ఆలయ చైర్మన్

నాగలాపురం: శ్రీసర్వమంగళ సమేత పళ్లికొండేశ్వర స్వామి దేవస్థానంలో గోశాల అదనపు షెడ్డు నిర్మాణానికి గురువారం భూమి పూజ చేశారు. ప్రస్తుతం ఉన్న గోశాలలో గోవులను కట్టేందుకు స్థలం తక్కువగా ఉండడంతో చెన్నైకి చెందిన దాత జయరామన్ అదనపు షెడ్డు నిర్మాణానికి ముందుకొచ్చారు. దేవస్థానం చైర్మన్ ఏపీఎం బాలాజీ రెడ్డి, కార్యనిర్వాహణ అధికారి కె.రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో దాత జయరామన్ చేతుల మీదుగా అర్చకులు భూమి పూజ నిర్వహించారు. ఆలయ పాలక మండలి సభ్యులు కె.ఆనంద్, సత్య రమేష్, చిత్ర రఘు, ప్రత్యేక ఆహ్వానితులు రాధాకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఎమ్మెల్సీ పరామర్శ

ఏర్పేడు: మండలంలోని పాతవీరాపురంలో నాదముని కుటుంబాన్ని గురువారం ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం పరామర్శించారు. కడుపు నొప్పి భరించలేక నాదముని మనస్తాపానికి గురై పురుగు మందు తాగి తిరుపతిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. ఆ గ్రామానికి వెళ్లి మృతదేహానికి ఎమ్మెల్సీ నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. వైఎస్సార్ సీపీ మండల మాజీ అధ్యక్షుడు గురవారెడ్డి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు మునిరత్నంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రథోత్సవానికి సర్వం సిద్ధం

చంద్రగిరి(తిరుచానూరు): పద్మావతి అమ్మవారి వాహనసేవల్లో తలమానికమైనది రథోత్సవం. బ్రహ్మోత్సవాల్లో ఎనిమిదో రోజు ఉదయం అమ్మవారు రథోత్సవంలో ప్రసన్నమూర్తిగా భక్తులందరికీ దర్శనమిస్తారు. ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం 8.40 గంటలకు ధనులగ్నంలో రథోత్సవం ప్రారంభం కానుంది. దీనికోసం టీటీడీ అధికారులు సిబ్బంది సర్వం సిద్ధం చేశారు. రథాన్ని వివిధ కళాఖండాలు, దేవతామూర్తుల ప్రతిమలు, అశ్వాలు, పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. రథమండపాన్ని వివిధ పుష్పాలు, చలువ పందిళ్లు, పచ్చని తోరణాలతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. రథం సులువుగా తిరిగేందుకు వీలుగా తిరుమాడ వీధుల్లో ఇసుక పరిచారు. రథోత్సవంలో అపశ్రుతి దొర్లకుండా టీటీడీ ఇంజనీరింగ్, విజిలెన్స్, పోలీస్ అధికారులు సమన్వయంతో ముందస్తు భద్రతా చర్యలు చేపట్టారు. మాడవీధుల్లో భక్తుల రద్దీని నియంత్రించేందుకు ప్రత్యేక బారికేడ్లను ఏర్పాటు చేశారు.

## బాక్సింగ్‌లో జిల్లా క్రీడాకారులకు పతకాలు



రాష్ట్ర బాక్సింగ్ పోటీలలో పతకాలు సాధించిన తిరుపతి జిల్లా క్రీడాకారులు

తిరుపతి కల్చరల్: విశాఖపట్నంలో ఈ నెల 13 నుంచి 15వ తేదీ వరకు జరిగిన ఏడో ఎలైట్ బాక్సింగ్ స్టేట్ ఛాంపియన్‌షిప్ పోటీలలో తిరుపతి జిల్లా క్రీడాకారులు ఉత్తమ ప్రతిభతో పతకాలు కైవసం చేసుకున్నారు. ఈ పోటీలలో తిరుపతికి చెందిన కె.శోభ 52 కేజీల విభాగంలో సిల్వర్ మెడల్ సాధించారు. 52 నుంచి 54 కేజీల విభాగంలో పి.బేబీక బ్రాంజ్ మెడల్, బాలికల 63–66 కేజీల విభాగంలో ఎస్.సుప్రియ కాంస్య పతకం సాధించారు. అలాగే 57 నుంచి 60 కేజీల బాలుర విభాగంలో పి.బాలాజీ కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారు. తిరుపతి ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వై.ప్రవీణ్, శ్రీధర్ క్రీడాకారులను అభినందించారు.

### ఘనంగా మధుమేహ దినోత్సవం



రేణిగుంట: స్థానిక అమర ఆస్పత్రిలో గురువారం ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని నిర్వహించారు. మధుమేహ లక్షణాలు, నివారణపై అవగాహన కల్పించారు. డాక్టర్లు హర్షితరెడ్డి, వరుణ్, ఆస్పత్రి సీఈఓ వేణుగోపాల్, నరసింహ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

### రూ.80 లక్షలతో ఆలయ పునర్నిర్మాణం

నాయుడుపేటటౌన్: మండలంలోని మేనకూరులో శిథిలావస్థకు చేరిన శ్రీఆనందవల్లి, అగస్తీశ్వర స్వామి ఆలయాన్ని పునర్ నిర్మిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ నల్లు కస్తూరయ్య తెలిపారు. దేవదాయ శాఖకు చెందిన ఏఈ ఆనంద్‌తో కలసి ఆలయ నిర్మాణ పనులను గురువారం పరిశీలించారు. చైర్మన్ మాట్లాడుతూ చరిత్రాత్మక ఆలయం శిథిలావస్థకు చేరుకోవడంతో మంత్రి పెద్దిరెడ్డి చొరవతో దేవదాయ శాఖ నుంచి రూ.80 లక్షల నిధులు మంజూరు చేయించినట్లు చెప్పారు.